
# మువ్వ




**గది తలుపులు మూసి ఉన్నాయి.**

**మునివేళ్ళతో తట్టాను.**

**"ఎవరూ..." మువ్వ స్వరం.**

**'నేను... సైదులుని'**

**'.....'**

**కొన్ని క్షణాలు నిశ్శబ్దం.**

**తర్వాత తలుపులు తెరుచుకున్నాయి.**

ఎదురుగా, ఆదరాబాదరాగా చుట్టుకున్న చీరలో మువ్వ.

లోపలికి రమ్మని ఆహ్వానింపు.

అడుగులు వేసాను.

లోపలి దృశ్యం చూడగానే ఒకింత విభ్రమానికి లోనైనాను.

నులకమంచంపై అర్థనగ్నంగా ఎవరో నడివయస్సు వ్యక్తి.

నల్లగా, దృఢంగా ఉన్నాడు.

నేను వచ్చీరావడంతోనే ఆయన బట్టలు వేస్కొని, మువ్వవైపు సాలోచనగా చూసి నిష్క్రమించాడు.

నేను ఇబ్బందిగా కదిలినాను.

తలెత్తి మువ్వకేసి చూసాను.

మువ్వ నా కళ్ళలోకే చూస్తోంది.

ఆ కళ్ళు స్వచ్ఛంగా ఉన్నాయి.

నిర్మలంగా, నేనెపుడూ పసిగట్టలేని నరకంలా, మృదువైన వింత వర్ణం వంటి స్వర్గంలా మెరుస్తున్నాయి.

నేనెవుడైనా చిత్రించగలనా అంతటి నిశ్శబ్ద శబ్ద చిత్రాన్ని?

చిత్రంగా నవ్వే ఆ కళ్ళు.

ప్రశాంతమైన ఆమె దృక్కులు.

నాలో అలజడి క్రమేపీ తగ్గిపోయింది.

ఇగిరిపోయిన రంగులా, ఆరిపోయిన పెయింటింగ్‌లా ఒకలాంటి వెలితి.

మృత్యు బీభత్సంలో జన్మించిన వెన్నెల లాంటి ప్రశాంతత.

నాకిపుడు బావుంది.

ఇపుడు మువ్వ మరికాస్త దగ్గరగా వచ్చింది.

ఒంటికి చుట్టుకున్న చీరని విప్పేసింది.

ఒక ద్వీపంలా ఆమె.

సుతారంగా కదిలిస్తే, నాలో కెరటకెరటాల్లా నిద్ర లేచిన ఆవేశం.

ఈసారి మరీ కొత్తగా.

వెచ్చని మువ్వ సన్నిధి.

నగ్న సౌందర్యం.

నాలో ఘనీభవించిన ఆర్తి కరిగిపోసాగింది.

నా మొహాన్ని చేతుల్లోకి తీసుకొని పెదాలపై సుతారంగా చుంబించింది.

బ్రష్ జారిపడిన భీతి

దుఃఖం ఉలిక్కిపడ్డట్లు కలవరం.

నాలో ప్రకంపనలు.

ఉష్ణం రగిలిపోతోంది.

క్షణాల్లోనే ఇరువురం మంచంపై వాలిపోయాం.

** ** **

ఇవ్వాళ్టికి మువ్వ పరిచయమై ఏడాదవుతోంది.

నే వెళ్ళేసరికి మువ్వ ఇంట్లోనే వుంది.

రెండురోజులుగా రాకపోయేసరికి 'ఏం చేసావూ...?" అని ప్రశ్నించింది.

నేను బదులుగా చిన్నగా నవ్వి, 'నీకోసం ఒక జ్ఞాపిక' అన్నాను. నా గొంతు నాకే విచిత్రంగా విన్పిస్తోంది.

'నీకై జ్ఞాపిక తెచ్చాను" అన్నాన్నేను మళ్ళీ.

'జ్ఞాపిక?'

'ఓహ్... గిఫ్ట్'

'బహుమతి' అనొచ్చుగా నవ్వుతూ ప్యాక్‌ని విప్పుతోంది మువ్వ.

కోల మొహం. అరమోడ్పులైన కళ్ళు.

ఎత్తయిన వక్షోజాలు.

పల్చటి పొట్ట, చిరులేత చీకటిలోంచి అకస్మాత్తుగా నిద్రలేచిన వెల్తురు మొగ్గలు, పుష్పించిన శిలలు. సమస్త వర్ణ మిశ్రమంలో మువ్వ నగ్న సౌందర్యం.

"మన మిత్రుత్వానికి జ్ఞాపకంగా ఈ కాన్క" అన్నాను.

ఆ చిత్రం వంక కొన్ని క్షణాలు చూసి దీర్ఘంగా నిట్టూర్చింది మువ్వ.

తేరుకొని, యధాలాపంగా తిరిగి ఇచ్చేసింది.

నేను హతాశయుడనయ్యాను.

రంగులన్ని ఒలికిన కలవరం.

నైరాశ్యపు హృదయంతో గొంతు వణికింది...

"నచ్చలేదా" నా ప్రశ్న అసందర్భంగా ఉంది!

"నీ కోసమే గీసాను" నమ్మకంగా అన్నాను.

"ఐ లవ్‌యూ"

"న్నిజం" మళ్ళీ భరోసా ఇచ్చాను.

లాభంలేదు.

కొన్ని నిశ్శబ్ద క్షణాలు అలా వృధాపోయాయి.

** ** **

మువ్వ నాకేసి తిరిగింది.

ప్రశాంతంగా నావేపు చూసింది.

'ఈ చిత్రాన్ని ఎందుకు గీసావు సైదులూ...?' అని ఆత్మీయంగా ప్రశ్నించింది.

మౌనం దాల్చాను.

'నీపై నాకున్న ప్రేమని, అభిమానాన్ని ఎలా వ్యక్తం చేయను?' అన్నాను.

'కామాన్నీ, ద్వేషాన్నీ" నాలో నేనే మళ్ళీ.

.............

**ఫ్లక్స్**

"సైదులూ... నీ ప్రేయసికి నీవిచ్చే బహుమతి ఆమె అందమేనా? సౌందర్య చిత్రణేనా?" మువ్వ సూటిగా అడిగింది.

'ప్రేయసి... ప్రేయసి...'

ఆ మాటలకి కలవరపడ్డాను.

వాస్తవంగా, శీతలంలా తగిలాయా మాటలు.

తను నా ప్రేయసిగా వ్యక్తమైన మొదటి క్షణమది.

నాలో చెప్పలేని ఆశ్చర్యం!

దిగులు కూడా!!

ఏం చేయాలో పాలుపోక మువ్వ మాటలని మననం చేసుకుంటూ ఉండిపోయాను.

"నిస్సందేహంగా ఈచిత్రం అద్భుతమైనదే" మువ్వ.

"మనం కలయికలో ఉండగా తన్మయత్వపు క్షణాలని బంధించి దృశ్యబద్ధం చేసావు"

"నిజమే. అందం, ఆనందపు మిశ్రమమే ఈ చిత్రం"

కొంచెంసేపు మౌనంగా ఉండిపోయింది మువ్వ.

"సైదులూ నాకీ చిత్రం నచ్చలేదు" అంది.

"ఈ చిత్రమేకాదు. ఇటువంటి ఏ కళాఖండమైనా, మరే సజీవ నాటకమైనా, గొప్ప పుస్తకమైనా, ఇవేకాక అద్భుత దృశ్య కావ్యమైనా నచ్చదు" ఖరాఖండిగా చెప్పింది మువ్వ.

'ఎందుకు?' ఈ ప్రశ్న నాలోనే మూగవోయింది.

మువ్వని ఒప్పించలేని అశక్తత నన్ను కమ్మేసింది.

విశ్వాసాన్ని కోల్పోయినప్పటి విరక్తినన్ను ముంచెత్తింది.

ఇక నేను నులకమంచంపై కూలబడ్డాను.

ఒక వైఫల్య చిత్రంగా నన్ను నేను నిభాయించుకోలేని

అసమర్థత.

నిస్సత్తువగా వింటూండిపోయాను.

'కాలంతోపాటు మారే జీవితాన్ని, అందాన్ని చిత్రించలేని ఎంత గొప్ప కళ అయినా నాకు ఆనందాన్నివ్వదు. అది విషాదం కూడా'

ఇంకా చెప్పాలంటే 'డామ్ ఫెయిల్యూర్' స్పష్టంగా చెప్పింది మువ్వ.

'అటువంటి దాన్నేదీ నాకు పంచవద్దు' ఒక హెచ్చరికలా అంది. మువ్వ దుఃఖిస్తోంది.

తనలో ఇంతకాలం అవ్యక్తంగా ఉన్న భావాలని కన్నీటి బాష్పాలతో నివేదిస్తోంది.

'కాలంతోపాటు మారే చిత్రాన్ని ఎలా గీయగలను' స్వగతంలా పైకే అనేసాను.

** ** **

ఇక చేసేదేమి తోచలేదు. మాట్లాడేదేమీ కనిపించలేదు.

పెయింటింగ్ తీసుకుని వెనక్కి మరలాను.

'నీవేసిన చిత్రంలోని అందంతో నేనెప్పటికీ ఉండలేదు. నా అందమే కాదు. ఇష్టాయిష్టాలూ, సమస్త జీవితమూ కాలంతోపాటు మారిపోతోంది" మువ్వ మాటలే నాకు మళ్ళీమళ్ళీ వినిపిస్తున్నాయి.

భారంగా బయటకు అడుగులు వేసాను.

'సైదులూ' మువ్వ ప్రేమగా పిలుస్తోంది.

నేను ఆగిపోయాను.

మువ్వ నెమ్మదిగా నన్ను సమీపించింది.

నా చేతుల్లోని పెయింటింగ్ని తీసుకొని, ఆ చిత్రం దిగువన 'సైదులు' అని సంతకం చేసిన నా దస్తూరీని సుతారంగా ముద్దు పెట్టుకొంది.

తలెత్తి చిన్నగా నవ్వుతూ- 'సైదులూ... నాకు కళ కన్నా కళాకారుడే ప్రియం' అంది.

స్వతంత్రంగా నిలబడే కళాకారుడే... అనుక్షణం మార్పుకు చోటిస్తూ, అనంతమైన ప్రేమతో ఆశతో జీవించే కళాకారుడే ప్రియం. అతని నిజాయితీ ప్రియం. నిజం' అంది.

'మార్పునీ, జీవితాన్నీ ఆర్తితో వ్యక్తంచేసే ప్రయత్నానికి ఉన్న అర్థంవేరు. వ్యర్థ ప్రయత్నాలు వేరు?' అర్థోక్తిగా ఆగిపోయింది.

నేనిక వినలేకుండా చీకట్లోకి తప్పుకున్నాను.

** ** **

మరుసటి దినం.

రాత్రిపూట

పదిగంటలయిందేమో. చీకటి గడ్డకడ్తోంది. మువ్వని కలసి గంట కావొస్తోంది. ఎందుకనో నా రాక మువ్వకి అయిష్టంగా ఉంటుందని అనుకున్నాను.

కానీ అది నిజం కాలేదు.

మువ్వ ఎప్పట్లానే ఏమీ జరగనట్లే వ్యవహరించింది.

రంగులన్నీ తెల్లబోయినట్లు ఫీలయ్యాను.

మువ్వ నన్ను ప్రేమతో నవ్వుతూ దగ్గరకు లాక్కొన్నపుడు నాకెంత ఇబ్బందిగా ఉందో!

ఆ సంగతి పసిగట్టిందో ఏమో. మువ్వ తొలుత నన్ను కబుర్లలోకి దించింది. అక్కడి నుండి మరింత దగ్గరి సంభాషణలు.

ఇవీ నాలోని సందిగ్ధతని తొలగించలేదు. అయినా ముభావంగానే మువ్వ కౌగిల్లోకి వెళ్ళాను.

ఆ రాత్రి మొదటి అనుభవం నాలోని బెరుకుని తగ్గించింది. కొంత అలజడి తగ్గి కుదుటపడ్డాను.

ఇపుడు నేను మువ్వకేసి పరిశీలనగా చూసాను.

ఆమె నన్నే చూస్తోంది.

ఇరువురం పకపక నవ్వుకొన్నాం.

** ** **

మువ్వ సౌందర్యం కొత్తేమి కాదు.

కానీ కొత్త బెరుకేదో తగ్గాక మరీ గమ్మత్తుగా ఉంది.

మరింత దగ్గరై ఆమె వక్షోజాలని పరీక్షిస్తుండిపోయాను.

సుతారంగా లాలిస్తుంటే...

'స్తనాలకి వ్రేలాడే కళ్ళు" అంది మువ్వ.

చటుక్కున చేతుల్ని లాగేసుకొన్నాను.

కొన్ని నిమిషాలు గడిచిపోయాయి.

మువ్వ పల్చటి పొట్టని ముద్దాడాను.

'మలినం కాని కాన్వాసు. పాపం పండని గర్భం' కంఠం చిట్లిన సవ్వడి.

ఇక మువ్వ మాటలని వినొద్దనుకున్నాను.

ఆమెను నాలో ఇముడ్చుకున్నాను.

కాలంలా ఊగిపోయే లోలకంలా అనుభవం. అలిసిపోయిందేమో.

నేనిపుడు ఏ వర్ణాన్ని పసిగట్టలేని వివశత్వంతో ఉన్నాను. ఏ చిత్రమూ ఇవ్వలేని ఆనందాన్ని అనుభవిస్తున్నాను. రక్తం స్రవిస్తోన్న మువ్వ తలని ప్రేమగా ఒడిసిపట్టుకుని మళ్ళీ బలంగా గోడకేసి బాదాను.

అయినా మరోసారి.

ఆమె నీరసంగా 'వొద్దని' రిక్వెస్టు.

నేను వినలేదు.

బలవంతపెట్టాను.

మరోసారి... ఇంకోసారి.

రాత్రి పొడవునా పూల కలవరం.

ఆవేశం భగ్నమయ్యేవరకూ మువ్వని వదలలేదు.

పలుసార్లు గాయపడ్డ మువ్వ దేహం సొమ్మసిల్లింది.

** ** **

చిత్రం.

ఇంత జరిగినా మువ్వ మొహంలో ప్రశాంతత.

గొప్ప నిశ్చింత.

పెదాలు చిరునవ్వుతో విచ్చుకున్నట్లు.

లేదు... లేదు

ఏదో ప్రశ్నిస్తున్నట్లు.

నాలో దగ్ధంకాని చిత్రమేదో అసహనంగా కదలాడుతోంది.

నిప్పుని రాజేస్తోంది.

నెమ్మదిగా నన్ను నేను నిభాయించుకొనే ప్రయత్నం చేశాను. అయితేనేం నిస్సత్తువగా ఉన్న మువ్వ నగ్న దేహం ఎంత కాంతితో మెరుస్తోంది.

మత్తెక్కించే మువ్వ సౌందర్యం నా ఉనికిని ప్రశ్నిస్తున్నట్లే ఉంది.

నా అనుభవాన్ని సవాల్ చేస్తున్నట్లే ఉంది.

అటూ ఇటూ చూసాను.

మువ్వని సమీపించాను.

ప్రియమైన ఆమె కోల మొహాన్ని నా చేతుల్లోకి తీసుకున్నాను.

బడలికగా మూసి ఉన్న కళ్ళు.

అలజడిగా మూసుకున్న పెదాలు.

కఠిన శిలవంటి వక్షోజాలు.

మువ్వలో ఏ మార్పూలేదు.

నే గీసిన చిత్రమే మువ్వ.

అందం. ఆనందం మిశ్రమంలో విశ్రమించిన అస్తిత్వం మువ్వ.


అదే నిర్మలత్వం.

అదే ప్రశాంతత.

మంచంపై మువ్వని వదిలేసి దూరంగా వెళ్ళాను.

** ** **

కిటికీ గుండా ఆకాశంకేసి చూసాను.



నక్షత్రాలు రాలిపోవేమి?

ఆకాశానికి అతికించిన దురదృష్టాలవి!

సిగరెట్ వెల్గించి ఆలోచించసాగాను.

నీలాకాశానికి ఇంతటి చిక్కటి గాఢత ఎక్కడిది?

నలుపుకి ఇంత లోతూ, తొర్రలూ, వైభవం ఎలా వచ్చింది?

అంతా సృష్టి.

రాత్రి సృష్టి

గొప్ప ఆకర్షణ తాలూకు సాడిజం- ఈ నలుపు వర్ణం.

అదేమిటి?

నన్ను నేను నివేదించుకొంటున్నాను.

నో!

తెలిసీ చేయని తప్పు కూడా అసంబద్ధమే.

నిశ్చేష్టులని చేసే చిత్రమే సందర్భవంతం.

ఎస్!!

వడివడిగా మువ్వ వద్ద కెళ్ళాను.

ఆమె పొడువాటి శిరోజాలను బిగించి పట్టుకొని తలని గోడకేసి బాదాను.

మువ్వలో స్వల్ప కదలిక.

మళ్ళీ గట్టిగా బాదాను.

తల పగిలి రక్తం స్రవిస్తోంది.

నేనిపుడు ఏ వర్ణాన్ని పసిగట్టలేని వివశత్వంతో ఉన్నాను. ఏ చిత్రమూ ఇవ్వలేని ఆనందాన్ని అనుభవిస్తున్నాను. రక్తం స్రవిస్తోన్న మువ్వ తలని ప్రేమగా ఒడిసిపట్టుకుని మళ్ళీ బలంగా గోడకేసి బాదాను.

గది గోడపై మువ్వ తాలూకు రక్తం.

నిశ్శబ్దంగా, నిదానంగా జారాడుతోంది.

ఒక అధివాస్తవిక చిత్రం రూపొందిన కాలమది.

** ** **

"Our's is an especially a tragic age so, we refuse to accept it"

- D.H.Lawrence